ఏయూలో తాత్కాలికంగా హాస్టల్స్ మూసివేత

విశాలాంధ్ర-విశాఖపట్నం : ఆంధ్ర విశ్వ విద్యాలయం క్యాంపస్‌లోని పరీక్షలు ముగిసిన విద్యార్థులకు హాస్టల్స్‌ను శనివారం సాయంత్రం నుంచి తాత్కాలికంగా మూసివేయనున్నారు. ప్రతి సంవత్సరం చేపట్టే వార్షిక మరమ్మతులు చేపట్టడానికి, అదేవిధంగా వేసవికాలం నేపథ్యంలో ఎదురవుతున్న నీటి కొరత ఇబ్బందులతోపాటు భద్రతా పరమైన కారణాలతో హాస్టల్స్ను తాత్కాలికంగా మూసివేస్తున్నట్లు ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య ఇ.ఎన్.ధనంజయరావు తెలిపారు. హాస్టల్స్నిర్వహణపై ఏయు అధికారులు ప్రిన్సిపాల్, చీఫ్వార్డెన్లు, ఇంజనీరింగ్ అధికారులతో విస్తృతంగా చర్చించి వారి సూచనలకు అనుగుణంగా ఈ నిర్ణయాన్ని సుకున్నారు. వేసవి సెలవుల సమయంలో హాస్టల్స్, మేస్లలో అవసరమైన మరమ్మతులు చేపట్టడానికి వీలుగా, ప్రస్తుతం ఎదురవుతున్న నీటి సమస్యను దృష్టిలో ఉంచుకొని హాస్టల్స్ను మూసివేయాలని వీరు అధికారులను కోరారు. వీరి ప్రతిపాదనను పరిశీలించిన అధికారులు రేపు సాయంత్రం నుంచి హాస్టల్స్ను మూసివేయనున్నట్లు ప్రకటించారు. విద్యార్థులు హాస్టల్స్ను ఖాళీ చేయాలని స్పష్టం చేశారు. పరీక్షలు ముగిసిన వెంటనే విద్యార్థులు తమ హాస్టల్స్‌ను ఖాళీ చేయాలని అధికారులు సూచించారు.

12న రెండవ విడత చందన సమర్పణ



విశాలాంధ్ర-సింహాచలం : ఉత్తరాంధ్ర ఆరాధ్యదైవం శ్రీవరాహలక్ష్మీనృసింహ స్వామివారికి రెండవ విడత చందన సమర్పణ ఈనెల 12న వైశాఖ పౌర్ణమి సందర్భంగా జరుగనుంది. ఇప్పటివరకు వైశాఖ శుద్ధ తదియ (అక్షయతృతియ) రోజున తొలివిడతగా 125కేజీలు సమర్పణ జరిగింది. 12వ తేదీన వైశాఖ పౌర్ణమి స్వామికి రెండో విడతగా 125కేజులు, జ్యేష్ఠపౌర్ణమి రోజున మూడవ విడతగా 125కేజీలు, నాలుగవ విడత గిరిప్రదక్షిణ మరుసటి రోజు(ఆషాఢ పౌర్ణమి) చందన సమర్పణ వెరసి నాలుగు విడతలుగా 12 మణుగుల శ్రీగంధాన్ని (సుమారు 500 కేజీలు) స్వామిపై పూతగా వేయటం జరగనుందని ఆలయ ప్రధాన అర్చకులు శ్రీనివాసాచార్యులు, స్థానాచార్యులు రాజగోపాల్ తెలిపారు.

పూర్ణా మార్కెట్ వద్ద సీపీఐ జిల్లా మహాసభల పోస్టర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర-విశాఖ : సీపీఐ విశాఖ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని పూర్ణా మార్కెట్ వద్ద శుక్రవారం వాల్ పోస్టర్ ని ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కె.ఎన్. క్షేత్ర పాల్, ఎం. మన్మథరావు మాట్లాడుతూ కమ్యూనిస్టు పార్టీ విశాఖ జిల్లా 25వ మహాసభలు ఈనెల 10, 11 తేదీల్లో జరుగుతున్నాయని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలపై ఈ మహాసభల్లో విస్తృతంగా చర్చించి భవిష్యత్తు కార్యాచరణను రూపొందిస్తామని తెలిపారు. మురికివాడల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని, పారిశుధ్యం మెరుగుపరచాలని, విద్యుత్తు, రోడ్లు వేయాలని అర్హులైన వారందరికీ తెల్ల రేషన్ కార్డులు మంజూరు చేయాలని కోరారు. రానున్న కాలంలో ఈసమస్యలపై గొంతెత్తుతామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సూరిబాబు, బంగారునాయుడు శ్రీనివాసరావు, బి సాంబయ్య, పైడిరాజు తదితరులు పాల్గొన్నారు.

నేడు వైఎస్ఆర్సిపి కమిటీ నియామకం

మండల పార్టీ ప్రెసిడెంట్ బంక సత్యం

విశాలాంధ్ర-ఆనందపురం : మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాలమేరకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ భీమిలి నియోజకవర్గం సమన్వయకర్త మజ్జి శ్రీను ఆధ్వర్యంలో అనందపురం మండలంలో గండిగుండం సర్పంచ్ గండ్రెడ్డి శ్రీనివాసరావు నివాసం వద్ద నేడు కమిటీల నియామక ప్రక్రియ ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆనందపురం మండల పార్టీ ప్రెసిడెంట్ బంక సత్యం తెలిపారు. అందులో భాగంగా జిల్లా, నియోజకవర్గ,మండల స్థాయి కమిటీలు ఒక్కో కమిటీకి 30 నుండి 40 మంది వరకు బాధ్యతలు అప్పగిస్తామని, సుమారు 300 మందికి ఆయా కమిటీల్లో స్థానం కల్పిస్తామని, తప్పనిసరిగా మండలంలో ఉన్న ప్రజా ప్రతినిధులు వైయస్సార్సీపీ కుటుంబ సభ్యులు తప్పనిసరిగా హాజరుకావాలని తెలిపారు.

విశాఖ నగర పరిశుభ్రత, సుందరీకరణకు ప్రాధాన్యత

విశాఖ నగర మేయర్ పీలా శ్రీనివాసరావు

విశాలాంధ్ర-విశాఖపట్నం : విశాఖ నగర పరిశుభ్రతకు, సుందరీకరణకు తొలి ప్రాధాన్యత ఇస్తున్నట్లు నగర మేయర్ పీలా శ్రీనివాసరావు పేర్కొన్నారు. శుక్రవారం ఆయన క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా విశాఖపట్నం ఆర్కే బీచ్ లో బీచ్ క్లీనింగ్ యంత్రాన్ని స్వయంగా నడిపి, వాటి పనితీరును పరిశీలించారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ ఎంతో సుందరమైన విశాఖ నగరాన్ని పరిశుభ్రమైన నగరంగా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుదు కృషి చేస్తున్నారని, అలాగే విశాఖకు సు విశాలమైన సాగర తీరం ఉందని ఎంతోమంది పర్యాటకులు, సందర్శకులు విశాఖ నగరానికి వస్తూ ఉంటారని, వారికి ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించేందుకు విశాఖ సాగర తీరాన్ని నిత్యం పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రాధాన్యత నివ్వాలని అధికారులకు సూచించారు. విశాఖపట్నం ఆర్కే బీచ్ లో బీచ్ క్లీనింగ్ యంత్రంతో శుభ్రం చేసే వాహనాల పనితీరును, విధానాన్ని పరిశీలించడంతోపాటు స్వయంగా బీచింగ్ క్లీనింగ్ వాహనాన్ని మేయర్ నడిపారు. సాగర తీరంలో అపరిశుభ్రతకు తావివ్వకుండా నిత్యం పారిశుధ్య కార్మికులచే వ్యర్థాలను తరలించి ఆ ప్రదేశాలను పరిశుభ్రపరిచేలా చర్యలు చేపట్టాలని, అలాగే వ్యర్థాలు వేయకుండా సందర్శకులు కు, పర్యాటకులకు దుకాణదారులకు ఎప్పటికప్పుడు అవగాహన కల్పించాలని జీవీఎంసీ ప్రధాన వైద్యాధికారి డాక్టర్ నరేష్ కుమార్ ను మేయర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ ప్రజారోగ్యపు అధికారులు, పారిశుద్ధ కార్మికులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జివిఎంసి టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్‌కు 8 వినతులు

జీవీఎంసీ సిటీ ప్లానరు వి.మీనాకుమారి

విశాలాంధ్ర-విశాఖపట్నం:మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ ప్రతి శుక్రవారం నిర్వహిస్తున్న టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్‌కి సంబంధించి 08 వినతులు వచ్చాయని జీవీఎంసీ సిటీ ప్లానరు వి.మీనాకుమారి తెలిపారు. శుక్రవారం ఆమె జివిఎంసి ప్రధాన కార్యాలయం లోని సమావేశ మందిరంలో సిపిలు, డీసీపీలు, ఏసీపీలతో కలిసి ప్రత్యేకంగా టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిటీ ప్లానరు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సోమవారం ప్రతిష్ఠాత్మంగా నిర్వహిస్తున్న పీజీఆర్ఎస్ కార్యక్రమంలో జివిఎంసి పట్టణ ప్రణాళికా విభాగానికి సంబంధించి ప్రజల నుండి అధికంగా ఫిర్యాదులు నమోదవుతున్నందున, ప్రతి శుక్రవారం జివిఎంసి పట్టణ ప్రణాళికా విభాగానికి సంబంధించి ప్రజల నుండి ఫిర్యాదులు/ వినతులను స్వీకరించేందుకు గానూ ప్రత్యేకంగా టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, సిటీ ప్లానరు అన్నారు. శుక్రవారం టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్ కార్యక్రమానికి జివిఎంసికి సంబంధించి 08 వినతులు వచ్చాయని, అందులో ముఖ్యంగా 1వ జోన్ కు 01, 2వ జోన్‌కు 02, 3వ జోన్‌కు 01, 4వ జోన్ కు 01, 5వ జోన్‌కు 02, 7వ జోన్‌కు 01 వినతులు వచ్చాయని తెలిపారు. జీవీఎంసీ పరిధిలో ప్రజలు పట్టణ ప్రణాళిక విభాగమునకు సంబంధించి ఫిర్యాదులు, అర్జీలు మొదలైనవి ప్రతి శుక్రవారం నమోదు చేసుకోవచ్చునన్నారు. వచ్చిన దరఖాస్తులను నిర్ణీత సమయంలో టౌన్ ప్లానింగు అధికారులు వెంటనే స్పందించి పరిష్కరించాలన్నారు.

సిపిఐ పశ్చిమ నియోజకవర్గ జనరల్ బాడీ సమావేశం నిర్వహణ

విశాలాంధ్ర-మల్కాపురం : సిపిఐ పార్టీ పశ్చిమ నియోజకవర్గం జనరల్ బాడీ సమావేశం శుక్రవారం మల్కాపురంలో జరిగింది. ఈ సమావేశానికి సిహెచ్ సత్యనారాయణ రెడ్డి అధ్యక్షత వహించారు సుమారుగా జోనల్ సమితి సభ్యులు 75 మందికి 45 మంది హాజరైనారు మే 10 న జరగబోయే విశాఖ జిల్లా 25వ మహాసభకు ప్రదర్శన కంచరపాలెం నెట్టు నుంచి ఐటిఐ జంక్షన్ వరకు జరుగుతుంది ఈ ప్రదర్శనకు సభ్యులందరూ హాజరు కావాలని పిలుపునిచ్చారు మరియు పట్టణాల్లో రెండు సెంట్లు పల్లెల్లో మూడు సెంట్లు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని అర్హులైన వారందరికీ కిట్కో ఇల్లులు ఇవ్వాలని నియోజకవర్గ సమితిలో ప్రభుత్వాలను డిమాండ్ చేశారు మరియు పశ్చిమ నియోజకవర్గం నూతన కార్యదర్శి కాంద్రేగుల సత్యాంజనేయ, పశ్చిమ నియోజకవర్గం సహాయ కార్యదర్శి గుడాల రాంబాబును ఎన్నుకోవడం జరిగింది. వందన సమర్పణ పోతిన రాము చేయడం జరిగింది. ఈకార్యక్రమంలో పాల్గొన్న విశాఖ జిల్లా కార్యవర్గ సభ్యులు కసిరెడ్డి సత్యనారాయణ, సీనియర్ కామ్రేడ్ నూనెల సూరిబాబు మరియు పోతిన రాము, గెండప్పారావు, ఎన్ వి త్రినాథ్ మరియు డి తిరుపతిరావు మరియు వర్మ, రామారావు మహిళా సమైక్య నాయకురాలు గుడాల జయ జి.రమణమ్మ బొంబాయి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ మహా సభలు జయప్రదం చేయండి

విశాలాంధ్ర బ్యూరో-విశాఖపట్నం : సిపిఐ విశాఖ జిల్లా 25వ మహాసభలు గోడపత్రిక ఆవిష్కరణ సీతమ్మధార జంక్షన్ అల్లూరి విగ్రహం వద్ద ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు వడాల గోవింద్ పాల్గొని మాట్లాడుతూ మే 10వ తేదీన కంచరపాలెం మెట్టు నుండి ఓల్డ్ ఐటీ జంక్షన్ వరకు జరిగే మహా ప్రదర్శన బహిరంగ సభలో కార్మికులు కర్షకులు మహిళలు యువకులు అన్ని వర్గాల ప్రజలు పాల్గొని ఈ మహాసభ ను విజయవంతం చేయవలసిందిగా పిలుపునిచ్చారు. 11వ తేదీన మాధవధారలో ప్రతినిధుల సభ నిర్వహించడం జరుగుతుంది. ఈ రెండు రోజులు పాటు నిర్వహించే మహాసభలలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్నటువంటి ప్రజా వ్యతిరేక విధానాల పైన చర్చించి భవిష్యత్తు ఉద్యమ పోరాట కార్యచరణను ఈ మహాసభల్లో రూపొందించుకోవడం జరుగుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో స్థానిక సిపిఐ నాయకులు మధు రెడ్డి, రావి అశోక్, లక్ష్మణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎన్డీఏ కూటమి పాలనలో ఉద్యోగాల వెల్లువ

- హోం మంత్రి వంగలపూడి అనిత
- ఎమ్మెల్యే పంచకర్ల ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా

విశాలాంధ్ర-పెందుర్తి : పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్‌బాబు ఆధ్వర్యంలో పెందుర్తి పీఎం శ్రీ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శుక్రవారం భారీ మెగా జాబ్ మేళా నిర్వహించారు. హోంమంత్రి వంగలపూడి అనిత జిల్లా కలెక్టర్ హరేంద్ర ప్రసాద్ ఏపీ అండ్ సీడ్స్ చైర్మన్ గండి బాబ్జి మేయర్ పీలా శ్రీనివాసరావు తదితర ప్రముఖులు పాల్గొని జాబ్ మేళాను ప్రారంభించారు. ఈ సందర్భంగా హెూం మంత్రి అనిత మాట్లాడుతూ ఎన్డీఏ ప్రభుత్వం పాలనలో కోకొల్లలుగా ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నామని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని నిరుద్యోగులకు సూచించారు. మంత్రి నారా లోకేష్ పాదయాత్రలో హామీ ఇచ్చిన మేరకు రాష్ట్రంలో 20 లక్షల ఉద్యోగుల కల్పనకు ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు గత ప్రభుత్వం నిరుద్యోగులను మోసం చేయడంతో వేలాదిమంది యువకులు ఉపాధి లేక చెడు వ్యసనాలకు బానిసలు అయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు కలెక్టర్ హరేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ నిరుద్యోగులు పెద్ద వేతనాల కోసం ఆరాటపడుతూ సమయాన్ని వృధా చేసుకోవద్దని అనుభవం సంపాదించి ఎదగాలని సూచించారు కూటమి ప్రభుత్వం ప్రతి మూడు నెలలకు ఒకసారి అన్ని నియోజకవర్గంలోనూ జాబ్ మేళా నిర్వహించి అర్హులందరికీ ఉద్యోగాలు కల్పిస్తున్నట్లు వెల్లడించారు ఈ కార్యక్రమంలో 45 కంపెనీలు ప్రతినిధులు హాజరుకాగా సుమారు 3000 మంది నిరుద్యోగులు తమ పేర్లను నమోదు చేసుకున్నారు అనంతరం ఆయా కంపెనీల ప్రతినిధులను, నియోజకవర్గంలో 10వ తరగతిలో అత్యంత ప్రతిభ కనబరిచిన విద్యార్థులను నాయకులు అధికారులు ఘనంగా సత్కరించారు అభ్యర్థులకు నిర్వాహ కంపెనీల ప్రతినిధులకు భోజనం స్నాక్స్ తదితర వసతులను ఎమ్మెల్యే పంచకర్ల సమకూర్చారు జనసేన కార్యకర్తలు నాయకులు వాలంటీర్లుగా వ్యవహరించి నిరుద్యోగులకు సహాయ సహకారాలు అందించారు కార్యక్రమంలో ఎన్డీఏ కార్పొరేటర్లు టిడిపి జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కేంద్రం ప్రారంభం : ఎమ్మెల్యే గంటా

విశాలాంధ్ర-తగరపువలస : భీమునిపట్నం రూరల్ మండలం మజ్జివలస గ్రామంలో స్థానిక నేత తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు నీలాపు సూర్యనారాయణ ఆధ్వర్యంలో భీమిలి రూరల్ మండలం 16 పంచాయతీలుకు సంబంధించిన ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కేంద్రంను మాజీ మంత్రి, భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు శుక్రవారం ఉదయం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గంటా మాట్లాడుతూ భీమిలి రూరల్ మండలం పరిధిలో గల 16 గ్రామ సచివాలయంలో బీసీ కార్పొరేషన్ ద్వారా ఆన్లైన్లో నమోదు చేసుకున్న మహిళలు అందరికీ కూడా మజ్జివలస కేంద్రంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉచిత కుట్టుమిషన్ శిక్షణ టైలరింగ్ కేంద్రం ద్వారా శిక్షణ ఇచ్చి ఉచితంగా కుట్టు మిషన్లు ప్రభుత్వం పంపిణీ చేయడం జరుగుతుంది. కావున గ్రామాల్లో ఉన్న మహిళందరూ కూడా మీ యొక్క పేర్లు నమోదు చేసుకొని ఉచిత కుట్టు మిషన్ టైలరింగ్ నేర్చుకొని తద్వారా మీరు లబ్ది పొందగలరని తెలిపారు. ఈ కార్యక్రమంలో భీమిలి జడ్పిటిసి గాడు వెంకటప్పుడు భీమిలి మండలం ఎంపీడీవో హనుమంతరావు పంచాయతీ విస్తరణ అధికారి రమేష్ నాయుడు, రెవెన్యూ అధికారులు,బిసి కార్పొరేషన్ అధికారులు, మండల అధికారులు మాజీ జెడ్పిటిసి సరగడ అప్పారావు, తెలుగుదేశం పార్టీ నాయకులు గుడ్డాల ఎల్లయ్య, గాడు తాతినాయుడు, మజ్జి వెంకటరావు, మజ్జివలస కూటమి సభ్యులు, సర్పంచ్ టి.ఆదిలక్ష్మి, వివిధ గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు, మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు, మజ్జివలస గ్రామ ప్రజలు, గ్రామ కార్యదర్శి మరియు సచివాలయం సిబ్బంది అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

శారదాపీఠం ఆక్రమణల నిజ నిర్ధారణకు త్రిసభ్య కమిటీ వేయాలి

తెలుగు శక్తి అధ్యక్షుడు బివి రామ్

విశాలాంధ్ర-పెందుర్తి : ఆక్రమిత భూమిలో నిర్మాణాలు చేపట్టిన విశాఖ శారదాపీఠంపై 8 వారాలు గడిచినా ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని పెందుర్తి తహసిల్దార్ ఎం.ఆనంద్‌కుమార్‌ను తెలుగుశక్తి అధ్యక్షుడు బివి రామ్ ప్రశ్నించారు. అంతకు ముందు రాష్ట్ర హెూం శాఖ మంత్రి వంగలపూడి అనిత, జిల్లా కలెక్టర్ హరేంద్ర ప్రసాద్, ఎమ్మెల్యే పంచకర్ల, మేయర్ పీలా శ్రీనివాస్‌కు పరిస్థితిని బివి రామ్ వివరించారు. పెందుర్తి తహసిల్దార్ కార్యాలయ ఆవరణలో శుక్రవారం ఉదయం ఆయన మీడియాతో మాట్లాడారు. పెందుర్తి లోని ఆక్రమిత భూములలో శారదా పీఠం అక్రమ నిర్మాణాలకు సంబంధించి తను పోరాటం చేస్తున్న సంగతి తెలిసిందే అన్నారు. ఈ క్రమంలోనే మార్చి 23వ తేదీన తహసిల్దార్ ఆనంద్‌కుమార్‌ను కలిసినప్పుడు.. శారదా పీఠం ప్రతినిధులు నాలుగు వారాల గడువు కోరారని, అందుకే పీఠంలోని అక్రమ నిర్మాణాలను కూల్చలేదని తహసిల్దార్ సమాధానం చెప్పారన్నారు. అయితే ఇప్పటికి ఎనిమిది వారాలు పైగా గడుస్తున్నా ఎందుకు శారదా పీఠం అక్రమ కట్టడాలు కూల్చలేదని ప్రశ్నించామన్నారు. అయితే ఈ విషయం ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని తహసీల్దార్ తెలియజేశారన్నారు. అయితే ఇదే విషయాన్ని హోంమంత్రి వంగలపూడి అనిత, కలెక్టర్ వద్ద ప్రస్తావించగా.. అక్రమాలను ఎంత మాత్రం సహించేదిలేదని, అవసరమైన చర్యలు తప్పవని వారు తెలియజేశారన్నారు. వైసిపి అరాచక పాలనలో విసిగి వేసారిపోయిన ప్రజలు కూటమి ప్రభుత్వానికి ఓటు వేసి అధికారం అప్పగించారన్నారు. అయితే విశాఖలోని కొందరు తెలుగుదేశం పార్టీ నాయకులు వైసిపికి కొమ్ము కాయడంతో పాటు శారదా పీఠాని కి రక్షణ కవచంగా నిలుస్తున్నారన్నారు. అయితే ఆ అదృశ్య శక్తి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస రావు, ఎంపీ శ్రీ భరత్, తెలుగు దేశం పార్టీ పార్లమెంటరీ అధ్యక్షుడు గండి బాబ్జి.. ఈ ముగ్గురిలో ఎవరో ఒకరు అయి ఉంటారని భావిస్తున్నామని బి.వి.రామ్ ఆరోపించారు. ఈ పరిస్థితులలో ప్రజలలో కూటమి ప్రభుత్వంపై విశ్వసనీయత పెరగాలంటే తక్షణమే వైసీపీ నాయకులకు, శారదా పీఠానికి రక్షణ కవచంగా మారిన అదృశ్య శక్తిని చంద్రబాబు నాయుదు గుర్తించి.. తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈనేపథ్యంలోనే వాస్తవాలను నీకు తెలిసినందుకు త్రిసభ్య కమిటీ ఏర్పాటు చేయాలని ప్రభుత్వానికి రామ్ విజ్ఞప్తి చేశారు. ఇదిలా ఉండగా గతంలో భీమిలిలో శారదాపీఠానికి వైసీపీ ప్రభుత్వం కేటాయించిన భూములను వెనక్కి తీసుకోవడంలో కీలకమైన ఫైల్‌ని ముందుకు కదలకుండా పల్లా శ్రీనివాసరావు అడ్డుకున్నారని ఆరోపించారు. అయితే తెలుగు శక్తి రంగంలోకి దిగడంతో ఆ భూములను ప్రభుత్వం తిరిగి స్వాధీనం చేసుకోగలిగిందన్నారు.

పాత్రికేయుల కోసం శారదాపీఠం భూములు కేటాయించాలి : ప్రభుత్వం స్వాధీనం చేసుకున్న భూములను ఎన్నో సంవత్సరాలుగా ఇళ్ల స్థలాల కోసం ఎదురుచూస్తున్న పాత్రికేయులకు కేటాయించాలని బి.వి.రామ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. నిస్వార్థంగా సమాజానికి ప్రభుత్వానికి మధ్య సేవలు చేస్తున్న పాత్రికేయులకు ప్రభుత్వం స్థలాలను కేటాయించి ఆదుకోవాల్సిన అవసరం ఉందన్నారు.

సీపీఐ తూర్పు నియోజకవర్గ కార్యదర్శిగా రెహమాన్ ఎన్నిక

విశాలాంధ్ర-విశాఖ : రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎం.పైడిరాజు డిమాండ్ చేశారు. తూర్పు నియోజకవర్గ సమితి సమావేశం హెచ్.బి.కాలనీలో పడాల గోవింద అధ్యక్షతన శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన పేద ప్రజలకు అర్బన్‌లో రెండు సెంట్ల స్థలం ఇవ్వాలని, ఇంటి నిర్మాణానికి రూ.5లక్షలు మంజూరు చేయాలని, ధరలను నియంత్రించాలని, గత ప్రభుత్వం పెంచిన ఆస్తి మూలధనం విలువ ఆధారిత పన్నును తగ్గించాలని కోరారు. సి.పి.ఐ ఆధ్వర్యంలో పోరాడి సాధించుకున్న విశాఖ రైల్వే జోన్ విధి, విధానాలను రూపొందించి వెంటనే రైల్వే జోన్ ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తూర్పు నియోజకవర్గ నూతన సమితిని ఎన్నుకున్నారు. నియోజకవర్గ కార్యదర్శిగా షేక్ రెహమాన్, సమితి సభ్యులుగా పడాల గోవిందా పైల ఈశ్వరరావు ఏ.దేవుడమ్మ దుల్ల సత్తిబాబు, కాయల లక్ష్మణరావు, యూకే.నాయుడు, నగిరెడ్ల మధు, బి.పుష్పలత, కొమర సందీప్, ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో సిహెచ్.కాసుబాబు, ఈగలవలస అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

వేగి పరమేశ్వరరావు నివాసానికి శాప్ చైర్మన్

విశాలాంధ్ర-పెందుర్తి : ఆంధ్రప్రదేశ్ స్పోర్ట్స్ అథారిటీ (శాప్) చైర్మన్ రవి నాయుడు శుక్రవారం ఉదయం రాష్ట్ర గవర్నర్ కార్పొరేషన్ డైరెక్టర్ పెందుర్తి గౌరీ సేవా సంఘం అధ్యక్షుడు, 97 వ వార్డు టిడిపి అధ్యక్షుడు వేగి పరమేశ్వరరావు నివాసానికి వచ్చారు. అరకు పర్యటనకు వెళ్తున్న రవి నాయుడు పెందుర్తిలో ఆగి పరమేశ్వర్రావు ఇంట్లో అల్పాహారం చేశారు. రవి నాయుడుకు పరమేశ్వర్రావుతో పాటు మండల టిడిపి అధ్యక్షుడు కరకదేముడు తదితరులు స్వాగతం పలికారు.

10, 11 తేదీల్లో సిపిఐ జిల్లా మహాసభలు

- శనివారం ప్రజా ప్రదర్శన, బహిరంగ సభ
- విజయవంతం చేయాలని సిపిఐ విజ్ఞప్తి

విశాలాంధ్ర-విశాఖ : సిపిఐ విశాఖ జిల్లా 25వ మహాసభల సందర్భంగా శనివారం సాయంత్రం 4 గంటలకు నగరంలోని కంచరపాలెం మెట్టు నుండి పాత ఐటిఐ జంక్షన్ వరకు ప్రజా ప్రదర్శన, అనంతరం ఐటిఐ జంక్షన్‌లో బహిరంగ సభ నిర్వహించనున్నట్టు సీపీఐ జిల్లా కార్యదర్శి ఎం.పైడిరాజు తెలిపారు. ఈ సభకు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ, సహాయ కార్యదర్శులు ముప్పాళ్ళ నాగేశ్వరరావు, జె వి సత్యనారాయణమూర్తి హాజరవుతారని, విశాఖ ప్రజలు సభను జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రతి మూడు సంవత్సరాలకు ఒకసారి నిర్వహించే పార్టీ జిల్లా మహాసభలు మే 10, 11 తేదీలలో రెండు రోజులు పాటు జరగనున్నాయని తెలిపారు. 11వ తేదీ ఉదయం 9 గంటలకు మురళీనగర్ లోని బీస్వేర్ ఫంక్షన్ హాల్లో ప్రతినిధుల సభ జరుగుతుందన్నారు. గత మూడు సంవత్సరాల కాలంలో పార్టీ నిర్వహించిన ఉద్యమాలను సమీక్షించుకొని రాబోయే మూడు సంవత్సరాల కాలానికి ఉద్యమ రూపకల్పన చేసుకుంటామని చెప్పారు. గడిచిన మూడు సంవత్సరాల కాలంలో విశాఖ ఉక్కు కర్మాగారాన్ని ప్రభుత్వ రంగంలోనే కొనసాగించాలని పార్టీ వరంగా, కార్మిక సంఘాల ఐక్యవేదిక నిర్వహించే పోరాటాలలో ప్రత్యక్షంగా పాల్గొన్నదని తెలిపారు. విశాఖ కేంద్రంగా దక్షిణ కోస్తా రైల్వే జోన్ ఇస్తామని 2019 ఎన్నికల్లో ప్రధాని మోదీ విశాఖలో ఇచ్చిన హామీ అమలు కోసం విశేషంగా కృషి చేశామని చెప్పారు. విశాఖ నగరం చుట్టుపక్కల ఉన్న విలువైన ప్రభుత్వ భూములను కాపాడడానికి అనేక ఉద్యమాలు నిర్వహించిందన్నారు. భవిష్యత్తులో కూడా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం విశేషంగా కృషి చేస్తామని తెలిపారు. సింహాచలం దేవస్థానం పంచ గ్రామాల భూసమస్యను తక్షణమే పరిష్కరించాలని, పరిశ్రమల నుండి విడుదలవుతున్న కాలుష్యాన్ని అరికట్టి ప్రజల ప్రాణాలు కాపాడాలని, పరిశ్రమల్లో 75 శాతం ఉద్యోగాలు స్థానికులకు కల్పించాలని డిమాండ్ చేశారు. విశాఖ నగరంలో మంచి నీటి సమస్యను పరిష్కరించాలని, గాజువాక, సత్యం జంక్షన్, మద్దిలపాలెం, హనుమంతువాక, కారు షెడ్, కొమ్మాది జంక్షన్లలో ఫ్లై ఓవర్ల నిర్మాణం పూర్తి చేసి ప్రజలు ఎదుర్కొంటున్న ట్రాఫిక్ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేసారు. భోగాపురం విమానాశ్రయానికి సులభంగా చేరుకునేలా ఎక్స్ ప్రెస్ హైవే నిర్మించాలని, త్వరితగతిన మెట్రో రైలు ప్రాజెక్టు నిర్మాణం కోసం కృషి చేయాలని, జిల్లాలో అర్హులైన పేద ప్రజలందరికీ పట్టణ ప్రాంతంలో 2 సెంట్లు స్థలం ఇచ్చి ఇంటి నిర్మాణం కోసం రూ.5 లక్షల రూపాయిలు మంజూరు చేయాలని కోరారు. టిడ్కో ఇళ్లను త్వరితగతిన పూర్తి చేసి మౌలిక సదుపాయాలు కల్పించి ఎంపిక చేసిన లబ్దిదారులకు స్వాధీనం చేయాలని కోరారు. ఉత్తరాంధ్ర జిల్లాల ఆరోగ్య ప్రదాయని కెజిహెచ్ కి ప్రత్యేక నిధులు ఇచ్చి అభివృద్ధి చేయడంతో పాటు విమ్స్‌ని కూడా కెజిహెచ్ తో సమానంగా అభివృద్ధి చేయాలని కోరారు. విశాఖ నగర అభివృద్ధికి అత్యంత ప్రధానమైన ఐటీ సెక్టార్స్ ను వేగంగా అభివృద్ధి చేసి ఉపాధి అవకాశాలు కల్పించాలని, ప్రశాంతమైన విశాఖ నగరంలో అసాంఘిక శక్తులను అరికట్టి గంజాయి, ఇతర మాదక ద్రవ్యాల వినియోగంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని డిమాండ్ చేశారు. గడిచిన 30 సంవత్సరాలుగా గాజువాక ఇనాం భూముల సమస్య పరిష్కారం చెయ్యలేదని, ఇప్పుడు ప్రభుత్వం జీఓ నెంబరు 45 తీసుకొచ్చి అనేక షరతులు పెట్టారని, ఎటువంటి షరతులు లేకుండా క్రమబద్ధీకరణ చేయాలని డిమాండ్ చేస్తూ ఉద్యమాలు నిర్వహిస్తామని తెలిపారు. సిపిఐ చేసే ఈ పోరాటాల్లో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు.

నిబంధనలు పాటించని ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి

ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి యు.నాగరాజు

విశాలాంధ్ర-విశాఖ : జిల్లాలో నిబంధనలు పాటించని ప్రైవేట్, కార్పొరేట్ విద్యా సంస్థలపై చర్యలు తీసుకోవాలని డీఈవో ప్రేమ్ కుమార్ కి ఆలిండియా స్టూడెంట్స్ ఫెడరేషన్ (ఏ.ఐ.ఎస్.ఎఫ్) నాయకులు శుక్రవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏ.ఐ.ఎస్.ఎఫ్. జిల్లా కార్యదర్శి యు. నాగరాజు మాట్లాడుతూ జిల్లాలో ఉన్న ప్రైవేట్, కార్పొరేట్ విద్యా సంస్థలు విద్యా హక్కు చట్టానికి తూట్లు పొడుస్తూ ముందస్తు అడ్మిషన్లు నిర్వహించడంతో పాటు అధిక ఫీజులు వసూలు చేస్తున్నాయని తెలిపారు. ఫైర్ సర్టిఫికేట్, ప్లే గ్రౌండ్ లేకుండా, తరగతులు నిర్వహిస్తున్న భవనాల్లో విద్యార్థుల రక్షణ కోసం గ్రిల్స్ ఏర్పాటు చేయకుండా కమర్షియల్ భవనాల్లో తరగతులు నిర్వహిస్తున్నారని చెప్పారు. అలాంటి పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. విద్యా హక్కు చట్టం ప్రకారం క్యాపిటేషన్ ఫీజు వసూలు చేయకూడదని, అడ్మిషన్ కోసం ఎటువంటి పరీక్ష నిర్వహించకూడదని, అడ్మిషన్ ఫీజు తీసుకోకూడదని, పాఠ్య పుస్తకాలపై స్కూల్ పేర్లను ముద్రించి అక్కడే పుస్తకాలు, యూనిఫామ్ కొనాలంటూ తల్లిదండ్రులను ఇబ్బంది పెట్టకూడదని అన్నారు. దీనికి విరుద్ధంగా విద్యా సంస్థలు వ్యవహరిస్తున్నాయని తెలిపారు. చట్టాలను భ్రష్టు పట్టించే విధంగా ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలు అడ్మిషన్ కి రూ.5వేలు నుండి రూ.10వేల వరకూ, బిల్డింగ్ ఫండ్ రూ.2వేలు వసూలు చేస్తున్నాయని తెలిపారు. పాఠ్య పుస్తకాలు తమ వద్ద కొనాలని ఇబ్బంది పెడుతున్నారని తెలిపారు. ఇవన్నీ పూర్తిగా విద్యాశాఖ నిబంధనలను ఉల్లంఘించడమేనని అన్నారు. వేసవి సెలవులలో కూడా బ్రిడ్జి కోర్సు పేరుతో తరగతులు నిర్వహిస్తూ విద్యార్థులను మానసిక ఒత్తిడికి గురిచేస్తున్నారని అన్నారు. నిబంధనలకు విరుద్ధంగా నడుపుతున్న ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని, లేని పక్షంలో ఆ స్కూల్స్ వద్ద ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. దీనిపై డీఈఓ స్పందిస్తూ స్పెషల్ కమిటీల ద్వారా పర్యవేక్షించి నిబంధనలు పాటించని స్కూల్స్ పై చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు పి.శేఖర్, ఉపాధ్యక్షులు కె.కిరణ్, నాయకులు శంకర్ పాల్గొన్నారు.

ఘనంగా దుర్గాబాయ్ దేశ్‌ముఖ్‌కు వర్ధంతి

విశాలాంధ్ర-విశాఖపట్నం : ఆంధ్ర విశ్వవిద్యాలయం దుర్గాబాయి దేశ్‌ముఖ్ మహిళా అధ్యయన కేంద్రంలో నేడు దుర్గాబాయి దేశ్‌ముఖ్ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డా.బి.ఆర్. అంబేద్కర్ న్యాయకళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య సీతామాణిక్యం దుర్గాబాయి దేశ్ముఖ్ చిత్రపటానికి పూలమాల వేసి అంజలి ఘటించారు. ఈసందర్భంగా సీతామాణిక్యం మాట్లాడుతూ భారత స్వాతంత్ర్య సమరయోధురాలు దుర్గాబాయి దేశ్ముఖ్ జీవితం నేటి తరానికి ఆదర్శమని అన్నారు. ఈ కార్యక్రమంలో దుర్గాబాయి దేశ్ముఖ్ మహిళా అధ్యయన కేంద్రం డైరెక్టర్ ఆచార్య పల్లవి, దూర విద్యా కేంద్ర డైరెక్టర్ ఆచార్య విజయమోహన మరియు ఇతర ఆచార్యులు, కేంద్ర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట

విశాలాంధ్ర-నందిగాం : మండలం కర్లపూడి గ్రామంలో నూతనంగా నిర్మించిన ఆంజనేయ స్వామి ఆలయంలో శుక్రవారం విగ్రహ ప్రతిష్ట మహోత్సవం వేడుకగా నిర్వహించారు.

ఉదయం విఘ్నేశ్వర పూజ, పుణ్యాహవాచనం తదితర పూజలను జరిపి విగ్రహాన్ని ప్రతిష్టించారు. మధ్యాహ్నం పెద్ద సంఖ్యలో అన్న ప్రసాద వితరణ చేపట్టారు. ఈ కార్యక్రమంలో పలువురు భక్తులు పాల్గొన్నారు.

హట్టహాసంగా అనంత పద్మనాభస్వామి శిఖర ప్రతిష్ట మహోత్సవం

విశాలాంధ్ర-పద్మనాభం : మండలం పద్మనాభం గ్రామంలో కొలువై ఉన్నటువంటి కొండపై ఉన్నటువంటి శ్రీ అనంత పద్మనాభ స్వామి ఆలయ సంప్రోక్షణ ఆలయ శిఖర ప్రతిష్ట నా కార్యక్రమం ఎంతో ఘనంగా నిర్వహించారు. ఈ ఈ కార్యక్రమం దేవాదాయ శాఖ ఈవో నానాజీ బాబు, ఆలయ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఎంతో ఘనంగా నిర్వహించారు. ముందుగా విష్వక్సేనపూజ, పుణ్యాహవచనం అనంతరం అర్చకబృందం ముహూర్తం ప్రకారం ఆలయ శిఖరంపై కలశంను ప్రతిష్ఠించారు.అనంతరం ఆలయ గర్భగుడిలో వేంద మంత్రాలతో సంప్రోక్షణ చేసారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అరవై లక్షల రూపాయలతో పునఃనిర్మించిన ఆలయాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే గంటాతో పాటు కంకణదారులైన గుప్త,పద్దు, దంపతులకు స్వామివారి మొదటి దర్శనం కల్పించారు. ఈ సందర్భంగా గంటా శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రజలంతా సుభిక్షంగా మరియు పాడి పంటలతో ఆరోగ్యంతో వర్ధిల్లాలని ఆ భగవంతున్ని కోరుకున్నట్టు, ముఖ్యంగా మన సరిహద్దులో సైన్యం అంతా క్షేమంగా ఉండాలని కోరుకున్నట్లు తెలియజేశారు. వైసీపీ భీమిలి నియోజకవర్గ సమన్వయకర్త మజ్జి శ్రీనివాస్ రావు (చిన్న శ్రీను) హాజరై వేదపండితుల ఆశీర్వచనం తీసుకున్నారు. అనంతుని ప్రత్యేక దర్శనం ప్రత్యేక పూజలు అనంతరం మీడియా తో మాటాడుతూ మా జగన్ మోహన రెడ్డి ప్రభుత్వంలో ఈ అభివృద్ధి పనులకు ఘాట్ రోడ్ పనులకు శ్రీకారం చుట్టడం జరిగింది.ఇలాంటి విశిష్టమైన స్వామి వారిని దర్శించుకునే భాగ్యం కలిగిందని ఈ ప్రాంతం పర్యాటకం గా ఎంతో అభివృద్ధి చెందాలని కొనియాడారు . విశాఖ జిల్లా వైసీపీ నూతన అధ్యక్షులు కె కె.రాజు ,భీమిలి మాజీ సమన్వయకర్త అవంతి మహేష్, మాజీ వుడా చైరపర్సన్ అక్కరమాని విజయనిర్మల,వెంకటరావు, స్వామివారిని దర్శించుకున్నారు .ఐదుకోట్లతో నిర్మించిన ఘాట్ రోడ్డును ఆయన ప్రారంభించారు.కొండ దిగువ నుండి ఎంపీపీ రాంబాబు ఏర్పాటు చేసిన మినీవ్యాన్ల ద్వారా భక్తులను కొండపైకి తరలించారు. అనంతుని నామంతో పద్మనాభం క్షేత్రం మారుమోగింది. అయితే ఆలయ ప్రతిష్ఠ జరిగినపుడు ఆలయ శిఖరంపై అనంతుని వాహనమైన గరుడుపక్షి కూడా ప్రదక్షిణలు చేసింది.అలాగే తాలాడ పద్దు భక్తులకు అన్నదానం చేసారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రాంబాబు, విశాఖ జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ ఎస్ గిరిబాబు, జనసేన భీమిలి సమన్వయకర్త పంచకర్ల సందీప్, చైర్మన్ టీడీపీ అధ్యక్షుడు రమణ, వైసీపీ మండల అధ్యక్షుడు కోరాడ లక్ష్మణరావు, బిజెపి కన్వీనర్ రూపకులు రవికుమార్, ఎంపీటీసీ లక్ష్మీనాయుడు, స్థానిక మండల అధికారులు, ప్రజా ప్రతినిధులు స్థానిక గ్రామస్తులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

దేవీపట్నంలో ప్రజా దర్బార్

విశాలాంధ్ర-దేవీపట్నం : అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం నియోజకవర్గ దేవీపట్నం మండలంలో ఈరోజు శాసనసభ్యురాలు మిరియాల శిరీష దేవి, మరియు తెలుగు యువత అధ్యక్షులు విజయభాస్కర్ ఇందుకూరుపేటలో ప్రజా దర్బార్ ఏర్పాటు చేయడం జరిగింది పోలవరం ముంపు గ్రామాల ప్రజలు తమ సమస్యలపై ఎమ్మెల్యే శిరీష దేవికి అర్జీలు ఇవ్వగా స్పందించి సదరు అధికారులకు చెప్పాగా సమస్యలు పరిష్కార దిషగా ప్రజాదర్బర్ సాగింది.ఈ కార్యక్రమంలో జనసేనాపార్టీ అధ్యక్షులు చారపు వెంకటరాయుడు 44గ్రామాల ముంపు గ్రామాల నిర్వాశితుల సమస్యలు పెండింగ్ లో ఉన్న ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ, భూ నష్టపరిహారం డీ పట్టలకు జన్యునిటి సర్టిఫికెట్ ద్వారా భూనష్టపరిహారం చెల్లించాలని, పునరావాస కాలనీల్లో అర కొర సౌకర్యాలు చేసి కాంట్రాక్టర్ లకు చేతులు దులుపుకున్నారని పూర్తి స్థాయిలో సౌకర్యాలు ఏర్పాటు చేయాలనీ, సత్యసాయి మంచినీళు అందించాలని, ఇందుకూరు నుంచి మంటూరు కాలనీ వరకు రోడ్డు వెయ్యాలని కచ్చులూరు కాలనీకి, చిన్నారిగండి కాలనీకి రోడ్డు వెయ్యాలని. ప్రభుత్వ జూనియర్ కళాశాల భవన నిర్మాణం పూర్తి చెయ్యాలని అధికారింగా లేటర్ ప్యాడ్ మీద ఇవ్వగ స్పందించిన ఎమ్మెల్యే శిరీష దేవి, మరియు విజయభాస్కర్, మినిస్టర్ నిమ్మల రామనాయుడు, దృష్టిలో పెడతామణి హామీ ఇవ్వటం జరిగింది. ఈ కార్యక్రమం లో టీడీపీ బీజేపీ నాయకులతో పాటు జనసేన ప్రధాన కార్యదర్శి కొమరం దొరబాబు, సీనియర్ నాయకులు కట్టమూరి వీరబాబు, తాళ్లూరి పవన్ కుమార్ రెడ్డి, తోకల గంగరాజు,కొత్తపల్లి సతీష్,సారపు ఉదయ్ కిరణ్, కోండ్ల సురేష్ రెడ్డి, సత్తిబాబు, జనసేన మీడియా కోఆర్డినేటర్ కారం దుర్గాప్రసాద్, కూటమి నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

కార్మికనగర్‌లో రాజు చెరువు కబ్జా

విశాలాంధ్ర-పెందుర్తి : ఇటీవల కాలంలో పెందుర్తి మండలంలో ప్రభుత్వ భూముల కబ్జా పర్వానికి అడ్డు అదుపు లేకుండా పోతోంది. ఖాళీ జాగా కనిపిస్తే చాలు దర్జాగా కబ్జా చేసి అక్రమంగా కట్టడాలు కట్టి కోట్లాది రూపాయల ప్రభుత్వ సంపదను కొల్లగొడుతున్నారు ముఖ్యంగా అధికారంలో ఉన్న కూటమి నాయకుల కబ్జాలను అరికట్టడంలో అధికారులు దారుణంగా విఫలమయ్యారన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. యదేచ్ఛగా జరుగుతున్న కబ్జాలను, అక్రమ కట్టడాలను అటు రెవెన్యూ అధికారులు ఇటు జీవీఎంసీ అధికారులు చూసి చూడనట్లు వదిలేయడంతో అధికార పార్టీ నాయకుల ఆగడాలకు అడ్డు అదుపు లేకుండా పోతుందని స్థానికులు విమర్శిస్తున్నారు. తాజాగా అధికార పార్టీ నాయకుడు ఒకరు జీవీఎంసీ 97వ వార్డు కార్మిక నగర్ లో రాజు చెరువును ఆక్రమించి షెడ్లు వేయడానికి చురుగ్గా పనులు సాగిస్తున్నారు. చెరువు గర్భాన్ని చదును చేసి షెడ్లు నిర్మించడానికి ఉపక్రమిస్తున్నప్పటికీ, రెవెన్యూ అధికారులు కానీ సచివాలయ సిబ్బంది గానీ అటువైపు కన్నెత్తి కూడా చూడటం లేదు. స్థానికులు ఫిర్యాదు చేసినా ఆ ప్రాంతం తమది కాదు అంటే, తమది కాదు అంటూ సచివాలయం అధికారులు ఒకరిపై మరొకరు నెపం వేసుకుంటూ తప్పించుకుంటున్నారు. రెవెన్యూ అధికారులు ఇప్పటికైనా స్పందించి కార్మిక నగర్ లోని రాజు చెరువు సర్వే నెంబర్ 163 లో ఆక్రమణలను వెంటనే తొలగించాలని ప్రజలు కోరుతున్నారు.

వెంకటేశ్వర స్వామి ఆలయంలో 617వ అన్నమయ్య జయంతి మహోత్సవాలు

విశాలాంధ్ర-పెదగంట్యాడ : వాంబే కాలనీ గరుడాద్రి కొండపై వెలసిన వైకుంఠ వెంకటేశ్వర స్వామి ఆలయంలో 617వ అన్నమయ్య జయంతి మహోత్సవాలు జీవీఎంసీ 65వ వార్డు బానోజీ తోట వాంబే కాలనీలో వెలసిన శ్రీదేవి భూదేవి సమేత వైకుంఠ వెంకటేశ్వర స్వామి ఆలయంలో పొన్నాడ వెంకట రామేశ్వరమ్మ శ్రీ అన్నమయ్య వెల్ఫేర్ సొసైటీ వారి సౌజన్యంతో ఆలయ ధర్మకర్త మంత్రి మంజుల, ఆలయ చైర్మన్ దొడ్డి రమణ నేతృత్వం వాగ్గేయ కారుడు తాళ్లపాక అన్నమాచార్యులు 617 వ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆంధ్రప్రదేశ్ బిజెపి లీడర్ డాక్టర్ సుహాసిని ఆనంద్, అన్నమయ్య వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు పి. శ్రీనివాసరావు విచ్చేసి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ముఖ్య అతిథులు మాట్లాడుతూ శ్రీ వెంకటేశ్వర స్వామి వారి నందకాంశ సంభూతుడుగా క్రీస్తుశకం 15వ శతాబ్దంలో జన్మించిన మహా భక్తులు తాళ్లపాక అన్నమాచార్యులు వైష్ణవ తత్వాన్ని ప్రస్తావిస్తూ 32 వేల పద్యాలలో హరి కీర్తన ఆచార్యుదాని కీర్తి గడించిన మహానుభావుడు అని ఆంధ్ర వ్మాయ చరిత్రలో పల్లవి, చరణాలతో పద రచన కితాడు మార్గదర్శకుడై పద కవితా పితామహుడు అని కీర్తికెక్కాడు అని అన్నారు. ఈ కార్యక్రమంలో 66వ వార్డు జనసేన ప్రధాన కార్యదర్శి లంకలత, పెంటకోట నాగేశ్వరరావు, పెంటకోట రాజు, కోవిరి సత్యారావు జానకి, నాగమణి, హిమజ, చిట్టెమ్మ శ్రీలక్ష్మి, ఆలయ కమిటీ సభ్యులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

విశాఖ జిల్లా జనసేన నాయకులు మజ్జి శ్రీను కుమార్తె వివాహ వేడుక

విశాలాంధ్ర-అనందపురం : విశాఖ జిల్లా రూరల్ జనసేన కార్యదర్శి మజ్జి శ్రీనివాసరావు (మాజీ సైనిక ఉద్యోగి) తృతీయ కుమార్తె గౌతమి- ప్రవీణ్ వివాహ వేడుక ఆనందపురం మండలం పెద్దిపాలెం కింగ్స్ కళ్యాణ వేదికలో వివాహ వేడుక ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి భీమిలి నియోజక వర్గం కూటమి శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు, జనసేన నాయకులు, ఎంఎస్ఎంఈ చైర్మన్ తమ్మిరెడ్డి శివశంకర్, జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, పర్యావరణ శాస్త్రవేత్త బొలిశెట్టి సత్యన్నారాయణ, జనసేన పార్టీ భీమిలి ఇంచార్జ్ డాక్టర్ సందీప్ పంచకర్ల, తెలుగుదేశం పార్టీ యువ నాయకులు గంటా రవితేజ, పలువురు రాజకీయ నాయకులు, పారిశ్రామికవేత్తలు పెద్దసంఖ్యలో వివాహ మహోత్సవానికి విచ్చేసి గౌతమి-ప్రవీణ్ దంపతులను ఆశీర్వదించారు. నాయకుల రాకతో కళ్యాణ మండపం వద్ద సందడి వాతావరణం నెలకొంది.

నగరంలో నాఖా బంధి

విశాలాంధ్ర-విశాఖ క్రైమ్ : నగర పరిధిలో ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలకు తావు లేకుండా నగర పోలీసు కమీషనర్ శంఖబ్రత బాగ్చి, ఆదేశాల మేరకు నగర పోలీసులు ప్రతి వాహనాన్ని క్షుణంగా తనిఖీలు నిర్వహించారు. గంజాయి, ఇతర మాదక ద్రవ్యాల అక్రమ రవాణా, మద్యం సేవించి వాహనం నడపడం, నిర్లక్ష్యంగా డ్రైవింగ్,అధిక లోడ్ ఉన్న వాహనాలు, వాహన రికార్డుల పరిశీలన, ఇతర చట్ట వ్యతిరేక కార్యక్రమాలు కట్టడికి, ముమ్మర తనిఖీలను నిర్వహిస్తూ, బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు, లాడ్జిలు, ఇతర ప్రాంతాలలో తనిఖీలు నిర్వహించారు. బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు, లాడ్జిలతో పాటుగా 42 ముఖ్య కూడళ్లలో జరిగిన ఈ తనిఖీలలో మొత్తం 1942 వాహనాలు తనిఖీ చేయగా అందులో సరైన రికార్డులు లేని 05 వాహనాలను సీజ్ చేసి, 31 హెల్మెట్లు లేని ద్విచక్రవాహనదారులపై, 09 డ్రంక్ & డ్రైవ్ లపై, ఇతర 04 మోటార్ వెహికల్ కేసులు నమోదు చేసారు.

శ్రీ కళ్యాణ వెంకటేశ్వర ఆలయంకు ఎమ్మెల్సీ వితరణ

విశాలాంధ్ర-కవిటి: కవిటి బీచ్ రోడ్లో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ కళ్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయంకు ఎమ్మెల్సీ నర్తు రామారావు శుక్రవారం 30 సిమెంటు బస్తాలను ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్దానంలో శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయం నిర్మాణం వలన వెంకటేశ్వర స్వామి భక్తులకు ఎంతో మేలు జరుగుతుందని కళ్యాణ వెంకటేశ్వర స్వామి దర్శనానికి వేరే గ్రామాలకు వెళ్లవలసిన అవసరం ఉండదని అన్నారు. ఆయనకు ఆలయ కమిటీ సభ్యులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కడియాల పద్మ, ఆలయ కమిటీ సభ్యులు ఆరంగి మధుబాబు,పాండవ చంద్రశేఖర్, పాపయ్య రెడ్డి, ఎం సీతాలు, పి.ఉమామహేష్,ఈపరి రమణ, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

కారెన్స్ క్లావిస్‌కి బుకింగ్‌లు ప్రారంభించిన కియా ఇండియా

విశాలాంధ్ర-విశాఖపట్నం : కారెన్స్ పోర్ట్‌ఫోలియోకు తాజా జోడింపుగా కారెన్స్ క్లావిస్‌ను ఆవిష్కరించినట్లు ప్రముఖ మాస్ ప్రీమియం కార్ల తయారీ సంస్థ కియా ఇండియా ప్రకటించింది. దీనికి గాను శుక్రవారం అర్ధరాత్రి నుంచి బుకింగ్లు ప్రారంభం అవుతున్నట్టు కియా ఇండియా స్టేట్ విభాగ డైరెక్టర్ గ్వాంగులీ చెప్పారు. పెద్ద, బోల్డ్, విశాలమైన 3 రో వాహనంగా ఇది రూపుదిద్దుకుందన్నారు. కారెన్స్ క్లావిస్ నేటి పెద్ద, ఆధునిక కుటుంబాల కోసం రూపొందించబడిందని, ఎంపీవీలు, ఎస్‌యూవీల మధ్య అంతరాన్ని తగ్గిస్తుందన్నారు. ఇది అధునాతన సాంకేతికత, భద్రత, భవిష్యత్తుకు అను గుణంగా సాగే సౌందర్యంతో సౌకర్యం, స్పేస్, బోల్డ్ డిజైన్‌ను మిళితం చేస్తుందని, క్లావిస్ అనే పేరు లాటిన్ పదబంధం క్లావిస్ ఆరుయా నుండి వచ్చిందని, కారెన్స్ క్లావిస్‌తో, కియా కొత్త తరం కుటుంబాల ఆకాంక్షలను ప్రతిబింబించే వాహనాన్ని అందిస్తోందన్నారు. లోతైన పరిశీలనలు, ఆలోచనాత్మక డిజైన్, అత్యుత్తమ ప్రపంచ సాంకేతికతను మిళితం చేస్తోందని, అరంగేట్రం నుండి కూడా కియా కారెన్స్ భారతదేశంలో ఫ్యామిలీ కార్ల విభాగాన్ని పునర్నిర్వచించిందన్నారు. కేవలం మూడేళ్లలోనే 2 లక్షలకుపైగా కుటుంబాల నమ్మకాన్ని సంపాదించిందని చెప్పారు.

గెలాక్సీ ఎఫ్56ను విడుదల చేసిన సామ్‌సంగ్

విశాలాంధ్ర-విశాఖపట్నం : భారతదేశంలో అతిపెద్ద వినియోగదారు ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ అయిన సామ్‌సంగ్ , తమ ఎఫ్ -సిరీస్ పోర్ట్‌ఫోలియోలో అత్యంత సన్నని స్మార్ట్‌ఫోన్ గెలాక్సీ ఎఫ్56 5జి ని ఈరోజు విడుదల చేసినట్లు వెల్లడించింది. ఈ స్మార్ట్‌ఫోన్ కేవలం 7.2ఎంఎం మందం మరియు ఫ్లాగ్‌షిప్ గ్రేడ్ కెమెరా, 6 తరాల ఆండ్రాయిడ్ అప్‌గ్రేడ్ సైకిల్, ముందు, వెనుక రెండింటిలోనూ గొరిల్లా గ్లాస్ విక్టస్ ప్లస్ రక్షణ, అధునాతన ఏఐ ఎడిటింగ్ సాధనాలు వంటి అనేక విభాగపు అత్యున్నత ఫీచర్లతో ప్రత్యేకంగా నిలుస్తుంది. శక్తివంతమైన, భవిష్యత్తుకు సిద్ధంగా ఉన్న సాంకేతికత ద్వారా కస్టమర్ల జీవితాలను శక్తివంతం చేయడంతో పాటుగా అర్థవంతమైన ఆవిష్కరణలను తీసుకురావాలనే సామ్‌సంగ్ యొక్క నిబద్ధతను గెలాక్సీ ఎఫ్56 5జి విడుదల పునరుద్ఘాటిస్తోంది. తమ జీవనశైలిని సంపూర్ణం చేసే స్మార్ట్‌ఫోన్ కోసం చూస్తున్న యువ వినియోగదారులకు అత్యున్నత అనుభవాలను అందించడానికి, డిజైన్ మరియు కార్యాచరణ పరిపూర్ణ సమ్మేళనాన్ని గెలాక్సీ ఎఫ్56 5జి తెస్తుంది" అని సామ్‌సంగ్ ఇండియా ఎంఎక్స్ బిజినెస్ డైరెక్టర్ అక్షయ్ ఎస్ రావు అన్నారు.

సైన్యానికి మద్దతుగా శ్రీ చింతామణి కాలనీవాసులు ర్యాలీ

విశాలాంధ్ర-కవిటి : పాకిస్తాన్ పై ధర్మ యుద్ధం చేస్తున్న భారత్ సైన్యం కు మద్దతుగా కవిటి శ్రీ చింతామణి కాలనీవాసులు కవిటిలో భారీ ర్యాలీ చేపట్టారు. ఈ మేరకు శుక్రవారం మండల కేంద్రమైన కవిటి మూడు రోడ్ల కూడలిలో పాకిస్తాన్ దుస్సహాసానికి యుద్ధము ద్వారా పాకిస్తాన్ ను మట్టికరిపిస్తున్న భారత్ సైనికులకు మద్దతుగా కవిటి శ్రీ చింతామణి కాలనీవాసులు మరియు కవిటి గ్రామ ప్రజల ఆధ్వర్యంలో భారీ ర్యాలీ చేపట్టారు. భారత్ మాతాకీ జై అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో కవిటి గ్రామస్తులు పాండవ చంద్రశేఖర్, ఆరంగి మధు, పి ఉమామహేశ్వరరావు, భావన రవి, శ్రీ చింతామణి కాలనీవాసులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

సహాయం అందించే గుణం కలిగి ఉండాలి

ఎంపీపీ ప్రతినిధి కడియాల ప్రకాష్

విశాలాంధ్ర-కవిటి: నిరుపేదలకు సహాయం అందించే గుణం ప్రతి ఒక్కరూ కలిగి ఉండాలని వైసిపి మండల కన్వీనర్, ఎంపీపీ ప్రతినిధి కడియాల ప్రకాష్ అన్నారు. ఈ మేరకు శుక్రవారం మురపాల దుర్గారావు కు కడియాల ప్రకాష్ ఆర్థిక సహాయం అందజేశారు. శిలగాం పంచాయతీ గుజ్జు పుట్టగ గ్రామానికి చెందిన మురపాల దుర్గారావు గత కొద్ది రోజులుగా తీవ్ర అనారోగ్యం పాలయ్యాడు. ఈ మేరకు కడియాల ప్రకాష్ పరామర్శించి 11 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కొర్రయి గోపాల్ పాల్గొన్నారు.

వెంకటాద్రిపై ఉత్సాహంగా నిర్మల విద్యార్థుల నృత్య ప్రదర్శన

విశాలాంధ్ర-పెందుర్తి : ఉత్తరాంధ్ర తిరుపతి వెంకటాద్రి కొండపైగల కలియుగ దైవం శ్రీవెంకటేశ్వర స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా శ్రీనిర్మల నృత్య నికేతన్ విద్యార్థుల "శ్రీనివాస కళ్యాణం" నృత్య రూపకం భక్తుల హర్షధ్వనాల మధ్య ఉత్సాహంగా జరిగింది. ప్రదర్శన అనంతరం ఆలయ ఈఓ వైదిక వర్గాలు నృత్య కళాశాల గురువు డాక్టర్ విజయ జ్యోతిని, కళాకారులను ఘనంగా సత్కరించారు. ముఖ్యంగా మూడేళ్ల చిన్నారి కృష్వీక ప్రదర్శించిన వినాయక స్తుతి ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకొని, ప్రశంసలు పొందింది. నిర్మల నృత్య నికేతన్ విద్యార్థులను భక్తులతో పాటు ఆలయ అధికారులు అర్చకులు అభినందించారు.

చేతివాటం... తాగునీటికి శాపం..!

- మోటారు ల నియంత్రణ జరిగేనా

- అసలే అరకొర నీరు, మారని అధికారుల తీరు

విశాలాంధ్ర-ఆమదాలవలస : ఆమదాలవలస పట్టణంలో తాగు నీటి వేతలు రోజు రోజుకి తీవ్రరూపం దాల్చుతున్నాయి. వేసవి తాపం పెరగడంతో తాగునీటి ఇబ్బందులు ఎదురవుతున్నా యి. పురపాలక సంఘంలో నాగావళి వంశధార నదు లలో పంపు హౌస్ లో ఉన్నప్పటికీ వాటి ద్వారా పట్ట ణ ప్రజలకు సరిపడా తాగునీరు అధికారులు అందించలేకపోతున్నారు. పంపు హౌస్ ల వద్ద ఉన్న బావుల లో నీటి నిలవలు పూర్తిస్థాయిలో చేరడం లేదు. వాల్టా చట్టాన్ని అధిగమించి ఇసుక తవ్వకాలు భారీ మొత్తం లో జరగటంతో నీటి సామర్థ్యం పూర్తిగా తగ్గిపోయిం ది. అంతేకాకుండా మోటార్లు ఎప్పటికప్పుడు మొరా యించటం తదితర కారణాల వలన తాగునీరు పూర్తి స్థాయిలో అందడం లేదు. 235 బోరు బావులు ఉన్నా యి. ఇవి కూడా ఎప్పటికప్పుడు మొరయించటంతో మరమ్మత్తుల దశలోనే ఉంటున్నాయి. తాగునీటి సర ఫరా విభాగంలో కొందరి చేతివాటం తాగునీటి సరఫ రాకు శాపంగా మారింది. కులాయి వచ్చే సమయంలో నీటిని అక్రమంగా తరలించేందుకు కొందరు మోటార్లు వేశారు. ఏ మోటర్లు ఎక్కడ ఉన్నవి అన్నది నీటి విభాగంలో కొంతమందికి తెలుసు. అయినప్పటికీ వారికు న్న చేతివాటంతో చూసి చూడనట్లు విడిచిపెడుతు న్నారు అనే విమర్శలు ఉన్నాయి. పట్టణంలో నివాసం ఉన్న ప్రజలకు పూర్తిస్థాయిలో తాగునీరు అందించే సామర్థ్యం ప్రస్తుతానికి లేదు. పరిస్థితులు ఇలా ఉన్న ప్పటికీ అధికారులు మాత్రం వారి తీరు మార్చు కోవ టం లేదన్న విమర్శలు ఉన్నాయి. అందరికీ సమానం గా తాగునీరు అందించాలన్న ఉద్దేశంతో ఇంటింటి కొళాయిలే కాకుండా 178 పబ్లిక్ కుళాయిలను కూడా ఏర్పాటు చేశారు. వాటి ద్వారా నీరు అందించేందుకు సామర్థ్యాన్ని పెంచుకోవాల్సి ఉంది. ఇటీవల తెలుగు దేశం పార్టీ కార్యాలయం చుట్టూరా కొన్ని మోటార్లను విద్యుత్ వైర్లు తొలగించారు. వెనువెంటనే పక్కన ఉన్న వాటిపై ఫిర్యాదులు రావడంతో అధికారులు ద్వంద్వ వైఖరి ప్రదర్శించి సులువుగా తప్పించుకున్నా రని తెలిసింది. మోటార్ల నియంత్రణలో అధికారులు చిత్తశుద్ధితో వ్యవహరించాల్సి ఉంది. అప్పుడే దిగువ నుండే ప్రజలకు తాగునీరు కొంతమేర అందుతుంది.

మోటార్ల నియంత్రణ జరిగేనా... పట్టణంలోని నివాసంలో ఉన్న కొంతమంది బడా బా బుల ఇళ్లకు తాగునీటిని చౌర్యం చేసే మోటార్లను తొల గించి దిగువన ఉండే వారికి తాగునీరు అందించటం జరిగే నాని పలువురు వాపోతున్నారు. ఈ మోటార్ల కారణంగా దిగువన ఉన్నవారికి తాగునీరు అందకపో వడమే కాక మోటార్ ప్రెజర్కు పురాతన పైపులు కావడంతో ఎక్కడికక్కడ లీకులు ఏర్పడుతున్నాయి. దీంతో సిబ్బంది రోడ్లను తవ్వి వాల్వులు మార్చవలసి వస్తుంది. నిత్యం ఇలా చేయడం కారణంగా శ్రమతో పాటు ప్రజాధనం కూడా వృధా అవుతుంది. పట్టణం లోని ప్రధాన రహదారి నుంచి మిగిలిన వార్డుల్లోని బడా బాబుల గృహాల వరకు ఈ మోటార్ల బెడద ఉందని అధికారులకు స్పష్టమైన నివేదిక ఉంది. అయి నప్పటికీ నియంత్రించడంలో అలసత్వం ఊహిస్తున్నా రు అనే విమర్శను మూట కట్టుకుంటున్నారు. ప్రభు త్వం మంజూరు చేసిన కొత్త పథకం అమలు జరిగి నంత వరకైనా మోటార్లను నియంత్రణ చేసి ఈ వేస విలో అందరికీ తాగునీరు అందించవలసిన బాధ్యత అధికారులపై ఉంది.

అసలే అరకొర... పట్టణ తాగునీటిగా వస్తే రెండు నదులలో పంపు హౌ స్ లు ఉన్నప్పటికీ జనాభాకు సరిపడా తాగునీటిని అందిపుచ్చుకునే సామర్థ్యం ప్రస్తుతానికి లేదు. పట్టణ శివారు వార్డులకు ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేస్తున్నారు. చింతాడ లో చిన్న నీటి పథకం ఉన్నప్ప టికీ ఆ ప్రాంతానికె అర్థమవుతుంది. 2018లో 40 లక్షలతో ఎన్టీఆర్ కాలనీ తిమ్మాపురానికి తాగునీరు అందించేందుకు పైపులైన్ ఏర్పాటు శంకుస్థాపనలు జరిగాయి. పనులు మధ్యలోనే నిలిచిపోవడంతో ఆ పథకం మూలన పడింది. ఇటీవల 68 కోట్లతో ఇంటిం టికి తాగునీరు అందించే విధంగా పనులు జరగాల్సి ఉన్నప్పటికీ బాలారిష్టాల నడుమ పనులు నిలిచిపో యాయి. అధికారులు పాలకులు సమన్వయం తో పనిచేస్తే పట్టణంలో తాగునీటి ఇబ్బందులు ఉండ వన్న వాదన ఉంది. ప్రభుత్వం మంజూరు చేసిన పథకాలను సమర్థవంతంగా పారదర్శకంగా అమలు జరిగితే తాగునీటి ఎద్దడి నివారించవచ్చునని పలు వురు అనుభవిజ్ఞులు చెబుతున్న మాటలు. అరకొ రగా వచ్చిన తాగు నీరును కుళాయిల ద్వారా అన్ని ప్రాంతాలకు పంపిణీ చేసే సమయంలో అధికారుల పర్యవేక్షణ ఉంటే నీటి చౌర్యం నిలువరించవచ్చని ప్రజలు భావిస్తున్నారు. ఏది ఏమైనప్పటికీ కొందరు అధికారులు చేతివాటాన్ని నిలువరించి చిత్తశుద్ధితో వ్యవహరిస్తే అందరికీ సమానంగా తాగునీరు అందు తుందని పట్టణ ప్రజలు ముక్తకంఠంతో అంటున్నారు.